| కొరింథీ రెండవ పత్రిక-2వ అధ్యాయము | | 2nd Corinthians 2 |
|---|---|---|
| మరియు నేను దుఃఖముతో మీ యొద్దకు తిరిగి రానని నా మట్టుకు నేను నిశ్చయించు కొంటిని. | 1 | But I determined this with myself, that I would not come again to you in heaviness. |
| నేను మిమ్మును దుఃఖపరచునెడల నా చేత దుఃఖపరచ బడినవాడు తప్ప మరి ఎవడు నన్ను సంతోషపరచును? | 2 | For if I make you sorry, who is he then that maketh me glad, but the same which is made sorry by me? |
| నేను వచ్చినప్పుడు ఎవరివలన నేను సంతోషము పొందతగినదో వారి వలన నాకు దుఃఖము కలుగకుండవలెనని ఈ సంగతి మీకు వ్రాసితిని. మరియు నా సంతోషము మీ యందరి సంతోషమేనని మీ అందరియందు నమ్మకము కలిగి ఈలాగు వ్రాసితిని. | 3 | And I wrote this same unto you, lest, when I came, I should have sorrow from them of whom I ought to rejoice; having confidence in you all, that my joy is the joy of you all. |
| మీకు దుఃఖము కలుగవలెనని కాదు గాని మీ యెడల నాకు కలిగియున్న అత్యధికమైన ప్రేమను మీరు తెలిసికొనవలెనని, నిండు శ్రమతోను మనో వేదనతోను ఎంతో కన్నీరు విడుచుచు మీకు వ్రాసితిని. | 4 | For out of much affliction and anguish of heart I wrote unto you with many tears; not that ye should be grieved, but that ye might know the love which I have more abundantly unto you. |
| ఎవడైనను దుఃఖము కలుగజేసి యుండినయెడల, నాకు మాత్రము కాదు, కొంతమట్టుకు మీయందరికిని దుఃఖము కలుగజేసియున్నాడు. నేను విశేష భారము వాని మీద మోప గోరక ఈ మాట చెప్పుచున్నాను. | 5 | But if any have caused grief, he hath not grieved me, but in part: that I may not overcharge you all. |
| అట్టివానికి మీలో ఎక్కువమంది వలన కలిగిన ఈ శిక్షయే చాలును. | 6 | Sufficient to such a man is this punishment, which was inflicted of many. |
| గనుక మీరిక వానిని శిక్షింపక క్షమించి ఆదరించుట మంచిది. లేనియెడల ఒకవేళ వాడు అత్యధిక మైన దుఃఖములో మునిగి పోవును. | 7 | So that contrariwise ye ought rather to forgive him, and comfort him, lest perhaps such a one should be swallowed up with overmuch sorrow. |
| కావున వాని యెడల మీ ప్రేమను స్థిరపరచవలెనని మిమ్మును బతిమాలు కొనుచున్నాను. | 8 | Wherefore I beseech you that ye would confirm your love toward him. |
| మీరన్ని విషయములయందును విధేయులై యున్నారేమో అని మీ యోగ్యత తెలిసికొనుటకే గదా పూర్వము వ్రాసితిని. | 9 | For to this end also did I write, that I might know the proof of you, whether ye be obedient in all things. |
| మీరు దేని గూర్చియైనను ఎవని క్షమించుచున్నారో నేనును వానిని క్షమించుచున్నాను.నేనేమైనను క్షమించియుంటే సాతాను మనలను మోసపరచ కుండునట్లు, మీ నిమిత్తము, క్రీస్తు సముఖమునందు క్షమించియున్నాను. | 10 | To whom ye forgive any thing, I forgive also: for if I forgave any thing, to whom I forgave it, for your sakes forgave I it in the person of Christ; |
| సాతాను తంత్రములను మనము ఎరుగని వారము కాము. | 11 | Lest Satan should get an advantage of us: for we are not ignorant of his devices. |
| క్రీస్తు సువార్త ప్రకటించుటకు నేను త్రోయకు వచ్చినప్పుడు ప్రభువు నందు నాకు మంచి సమయము ప్రాప్తించి యుండగా, సహోదరుడైన తీతు నాకు కనబడనందున. | 12 | Furthermore, when I came to Troas to preach Christ's gospel, and a door was **opened** unto me of the Lord, Rev 3:8 |
| నా మనస్సులో నెమ్మది లేక వారియొద్ద సెలవు తీసుకొని అక్కడ నుండి మాసిదోనియకు బయలు దేరితిని. | 13 | I had no rest in my spirit, because I found not Titus my brother: but taking my leave of them, I went from thence into Macedonia. |
| మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసన నను కనపరచుచు, ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము. | 14 | Now thanks be unto God, which always causeth us to triumph in Christ, and maketh manifest the savour of his knowledge by us in every place. |
| రక్షింపబడువారిపట్లను, నశించువారి పట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయై యున్నాము. | 15 | For we are unto God a sweet savour of Christ, in them that are saved, and in them that perish: |
| నశించువారికి మరణార్థమైన మరణపు వాసనగాను, రక్షింపబడువారికి జీవార్థమైన జీవపు వాసనగాను ఉన్నాము. | 16 | To the one we are the savour of death unto death; and to the other the savour of life unto life. And who is sufficient for these things? |
| కావున ఇట్టి సంగతులకు చాలిన వాడెవడు? మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలెఉండక,నిష్కాపట్యము గలవారమును దేవుని వలన నియమింప బడిన వారమునై యుండి, క్రీస్తు నందు దేవుని యెదుట బోధించుచున్నాము. | 17 | For we are not as many, which corrupt the word of God: but as of sincerity, but as of God, in the sight of God speak we in Christ. |